ప్రజాశక్తి

బుధవారం 26 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కార్పొరేటర్లను జనసేనలోకి ఆహ్వానిస్తున్న పవన్‌కళ్యాణ్, జనసేనలో చేరిన బాలినేని ప్రణీతేరెడ్డి

వైసిపి కార్పొరేటర్లు

జనసేన గూటికి..

- పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక
- నలుగురు తప్ప అందరూ అధికార 'కూటమి'లోనే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలకు ముందు రెండు పార్టీల్లో వైరి వర్గాలుగా ఉన్న నేతలు అందరూ ఇప్పుడు ఒకే గూటికి (అధికార కూటమి) చేరారు. ఒంగోలు కార్పొరేషన్‌కు చెందిన 20 మంది వైసిపి కార్పొరేటర్లు, మరో ముగ్గురు కోఆప్షన్ సభ్యులు మంగళవారం నాడు జనసేనలో చేరిపోయారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూపుగా ఉన్న వీరందరినీ ఆయనే స్వయంగా జనసేనలో చేర్పించారు. ఆ పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

20 మంది కార్పొరేటర్లతో పాటు ఇద్దరు కోఆప్షన్‌సభ్యులు వైసిపి వీడి జనసేనలో చేరారు. ఇక వైసిపికి నలుగురు కార్పొరేటర్లు, మరో ఇద్దరు కోఆప్షన్‌సభ్యులు మిగిలారు. కూటమి ప్రభుత్వం రాగానే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముందుగానే మేయర్, ▶ 2లో

అసంతృప్తి మొదలైందట..!

- సోషల్‌మీడియాలో తెలుగు తమ్ముళ్ల హెచ్చరికలు.. హితవులు
- ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ రాజీనామాకూ మద్దతుగా పోస్టింగులు
- పాలన ఇలాగే సాగితే 2029 నాటికి గడ్డుకాలమేని గగ్గోలు
- పథకాలు అందక పేదలూ.. పట్టు దొరక్క పార్టీ క్యాడర్ అయోమయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వరద నీటిలో కొట్టుకుపోయేవాడికి గడ్డి పోచ దొరికినా బయటపడతాననే ఆశ ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక తెలుగుదేశం క్యాడర్‌కు కనీసం ఆ గడ్డిపోచ కూడా ఇప్పటివరకూ దొరకలేదనే చర్చ సాగుతోంది. అందరిలోనూ ఏదో ఎక్కడో బయటకు చెప్పుకోలేని అసంతృప్తి కనిపిస్తోంది. ఎవరి వద్ద ప్రస్తావించాలో కూడా తెలియక తికమకపడుతున్నారు. తమ అభిప్రాయాన్ని ఎవరు విన్నా, ఎవరు వినకపోయినా వెళ్లబుచ్చుకునే సోషల్‌మీడియా ఉన్నందున ఇప్పుడు దాంట్లో అందరూ గగ్గోలు పెడుతున్నారు. అప్పట్లో వైసిపి ప్రభుత్వంపై మూడు నెలలకే అసంతృప్తి మొదలైందని.. అది ఆగలేదని.. ఇప్పుడూ మన ప్రభుత్వంపై అదే అసంతృప్తి కనిపించడం శోచనీయమంటూ సోషల్‌మీడియాలో తెలుగుతమ్ముళ్లు పోస్టింగులు పెడుతున్నారు. మారకపోతే 2029 నాటికి గడ్డుకాలం తప్పదంటున్నారు. సిఎం చంద్రబాబును, యువనేత లోకేష్‌ను ఉద్దేశించి హెచ్చరికలు చేస్తున్నారు. హితవులు చెబుతున్నారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉందని, ఎంత త్వరగా దిద్దుబాటు చర్యలు చేపడితే అంత మంచిదని వ్యాఖ్యానాలు చేస్తున్నారు. కొందరు ఘాటుగానే స్పందిస్తున్నారు. వీరిని ఫాలో అయ్యే పార్టీ క్యాడర్ కూడా సమర్థిస్తోంది. పోస్టులకు లైక్‌లు కొడుతున్నారు. ఇక తాజాగా ఏపి ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి రాజీనామాపైనా సోషల్‌మీడియాలో పెద్ద దుమారం రేగుతోంది. తెలుగుదేశం క్యాడర్‌లోనే చర్చ సాగుతోంది. ఆయనకు మద్దతుగా పోస్టింగులు పెడుతున్నారు. అలాంటి నిజాయతీపరుడు, సమర్థవంతమైన నాయకుడు రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందంటూ ప్రశ్నిస్తున్నారు. జిల్లాకు చెందిన జీవీరెడ్డి ఎన్నికలకు ముందు పార్టీ తరుపున టీవీ ఛానళ్లలో జరిగే చర్చావేదికల్లో పాల్గొన్నారు. పార్టీ వాయిస్ గట్టిగా వినిపించారు. ఇప్పుడు ఆయన ఏపి ఫైబర్‌నెట్‌లో జరుగుతోన్న ఉదంతాలపై అసంతృప్తితో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఒక్క కొత్త కనెక్షన్ ఇవ్వడం గానీ, సరైన ప్రసారాలు చేయడం గానీ జరగలేదన్నారు. వాస్తవం ▶ 2లో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్, ఎస్పీకి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిఐటియు నాయకులు మంగళవారం నాడు కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడిలను కలిసి విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు నియోజకవర్గం చుండూరు, అమృతలూరు, వేమూరు మండలాలు, రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం, చెరుకుపల్లి, బాపట్ల నియోజకవర్గంలోని ▶ 2లో

కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాసమస్యలపై మాట్లాడే

లక్ష్మణరావునే గెలిపించండి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

4లో ▲

మహాశివరాత్రికి

పటిష్ట భద్రత

ఎస్‌పి ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాల వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలియజేశారు. దోర్నాల - శ్రీశైలం ఘాట్ రోడ్డు లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే 112/100 నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

అసంతృప్తి మొదలైందట.!

(మొదటిపేజీ తరువాయి)

కూడా అదే.. గతంలో ఈ ప్రభుత్వమే ఏపి ఫైబర్‌నెట్‌ను ఏర్పాటు చేసింది. అప్పట్లో నెట్‌తో పాటు ఛానళ్లను నెలకు రూ.150కు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక దాన్ని పెంచింది. రూ.300కు చేశారు. ఇప్పుడు రేట్లు తగ్గించి ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాల్సింది పోయి ప్రైవేటు కేబుల్ వ్యవస్థకు లాభం చేకూర్చేలా ఏపి ఫైబర్‌ను నిర్వీర్యం చేస్తున్నారు. ఇవన్నీ ఇప్పుడు సోషల్‌మీడియాలో దుమారం రేపుతున్నాయి. వాస్తవంగా ఎలా ఉందన్నదీ పరిశీలన చేస్తే పాలనలో పట్టు లేదు. ఎంత ఆవేశంగా వైసిపిని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని తెచ్చారో ఆ తర్వాత 8 నెలలు గడిచినా ఎవరికీ పట్టు దొరకలేదు. పాలనపైనే సంతృప్తిగా కనిపించడం లేదు. ఇటీవల ప్రభుత్వం పలు అంశాలపై నిర్వహించిన సర్వేలోనూ ఇదే అసంతృప్తి వ్యక్తమయినట్లు సమాచారం. దీన్ని ఎలాగూ కప్పిపుచ్చలేరు. జిల్లాల్లోనూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయం లేదు. సమీక్షలు, సమావేశాల్లోనూ ఇది తేటతెల్లమవుతోంది. ఎందుకంటే అధికారుల నియామకాల్లో స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. మంత్రుల పాత్ర కూడా నామమాత్రంగానే ఉంది. జిల్లా, డివిజన్, మండల స్థాయి పోస్టింగులన్నీ నేరుగా లోకేష్ బృందం నుంచే జరిగాయి. అన్నీ అమరావతి కేంద్రంగానే నడిచాయి. అక్కడ ఏం జరిగిందో ఇక్కడ పాలనలో మాత్రం ఎవరి దారి వారిదైంది. ఎమ్మెల్యేల మాట కూడా అధికారులు వినడం లేదనే చర్చ సాగుతోంది. ఎందుకు ఇలా జరుగుతుందన్నదే అంతుచిక్కడం లేదు. పార్టీ క్యాడర్‌లో ఇదే వినిపిస్తోంది. ఎమ్మెల్యేల నుంచి అధికారులను ఏదైనా పని కోసం ఫోను చేయించి అక్కడకు వెళితే జవాబుదారీగా ఉండటం లేదనే చర్చ ఉంది. ఇదే క్యాడర్‌లో అసంతృప్తికి దారితీస్తోంది. ఏ పనులూ కావడం లేదనే ప్రచారం తీవ్రమైంది. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తోడయ్యాయి. ఏ పనులూ లేవు. కాంట్రాక్టులు లేవు. ఇసుక, మద్యం, రేషన్‌బియ్యం వంటివి కొందరికి ఆదాయవనరులుగా మారాయి. మిగతా క్యాడర్ తమ పరిస్థితి ఏంటని ఎమ్మెల్యేలను ఒత్తిడి చేస్తున్నారు. పాలనలో పట్టు లేదన్నది వాస్తవం. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గానీ, పథకాలు గానీ ఏమీ అందక పేదల్లోనూ ఎదురుచూపులే మిగిలాయి. వాటిపై రానురానూ నమ్మకం కూడా పోతోంది. ఇప్పటికీ సూపర్‌సిక్స్‌లో ఒక్క హామీనే నెరవేర్చారు. మిగతావి సందిగ్ధంగానే మారాయి. డబ్బులేవని చంద్రబాబు పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఎన్నికలకు ముందు ఇవన్నీ గుర్తు లేవా? ఆయనకు తెలియకుండానే ఈ హామీలు ఇచ్చారా? అనే ప్రశ్నలకు తెలుగుదేశం క్యాడర్ సమాధానాలు చెప్పలేని పరిస్థితి. ఇక రాజకీయంగా జరుగుతున్న తప్పిదాలను చూస్తే అవసరం లేకున్నా వైసిపి వాళ్లను చేర్చుకోవడం, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మొదలు సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎవరొస్తే వాళ్లను చేర్చుకుంటున్నారు. నిజంగా ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉండి జెండా మోసినోళ్లు, కేసులు పెట్టించుకున్నోళ్లు ఇప్పుడు గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదనకు గురవుతున్నారు. క్షేత్రస్థాయిలో మొన్నటివరకూ రెండు పార్టీల్లో ఉండి ఆధిపత్యం కోసం పోరాటాలు చేసినోళ్లు ఇప్పుడు ఒకే 'కూటమి'లో చేరిపోయారు. ఇక్కడే పెద్ద సమస్య వచ్చింది. ఇప్పుడు పదవులు, ప్రాధాన్యతల కోసం పోటీ పడుతున్నారు. మొన్నటివరకూ రాజకీయ యుద్ధమే చేయగా ఇప్పుడు ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. ఒంగోలులో వైసిపి కార్పొరేటర్లను సగం మందిని ఎమ్మెల్యే దామచర్ల టిడిపిలో చేర్చుకోగా మిగతా వారిని బాలినేని జనసేనలో చేర్చారు. మొన్నటివరకూ వీరిపై పోరాడిన తమ పరిస్థితి ఏమిటో ఆలోచించాలని తెలుగుదేశం క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది. 2014-19 మధ్యకాలంలో చేసిన తప్పిదాలే ఇప్పుడూ చేస్తున్నారనే అసంతృప్తి పార్టీ క్యాడర్‌లో బలంగా ఉంది. ఇది కూడా అసంతృప్తులకు దారి తీస్తోంది. ఏదేమైనా పార్టీ క్యాడర్ సోషల్‌మీడియాను వేదికగా చేసుకొని చేస్తోన్న ఈ ప్రచారాలను పార్టీ పెద్దలు ఏ మాత్రం చెవికి ఎక్కించుకుంటారో చూడాలి.

రోడ్డు ప్రమాద బాధితులకు తోడ్పాటునందించాలి

ప్రజాశక్తి -వేటపాలెం

రహదారులపై ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో బాధితులకు సహాయ సహకారాలు అందించాలని చీరాల డిఎస్‌పి మహమ్మద్ మోయిన్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఎక్కడైనా ప్రమాదం జరిగితే బాధితులకు వెంటనే వైద్య సహాయం అందించాలన్నారు. ప్రమాదాల్లో రక్తం పోవడం వల్ల అనేక మంది మృతిచెందుతున్నట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులు కోలుకోవడానికి, లక్షలాది రూపాయలు ఖర్చు అవుతాయన్నారు. తద్వారా ఆ కుటుంబం అప్పుల బారిన పడి కుటుంబ పరిస్థితి తల్లకిందులు అవుతుందన్నారు. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదని తలెఇపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించి తమ తల్లితండ్రులు సమాజం గర్వించేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ జగదీష్ బాబు, వేటపాలెం ఎస్ఐ యం.వెంకటేశ్వర్లు, చీరాల సిఐ పి. శేషగిరిరావు, కళాశాలజాతీయ సేవా విభాగం కో ఆర్డినేటర్ డి. జ్యోతి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ రమణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాస రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీత సర్వీస్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

సైన్స్ మాస పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

గీతా సర్వీస్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యమా లను నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థుల కోసం యంగ్ సైంటిస్ట్ కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళీకష్ణ సేవలు అభినందనీ యమని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. యంగ్ సైంటిస్ట్ ఇండియా సైన్స్ మాసపత్రికను ప్రారంభించిన మూడేళ్లు పూర్తయ్యింది. ఈ సందర్భంగా యంగ్ సైంటిస్ట్ ఇండియా సైన్స్ మాసపత్రికను అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరించారు.యంగ్ సైంటిస్ట్ కార్యక్రమాలకు 22 రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకూ 65,000 మంది పాల్గొన్నారు. ఆవిష్కార్ అవార్డుల ద్వారా ఇప్పటికే 25 ఆవిష్కరణలు రాబట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ విదా ర్యర్థులను ప్రోత్సహిస్తూ వారు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేసే ఒక విజ్ఞాన సమాచార మాసపత్రిక చీరాల నుంచి ప్రచురించడం ఎంతో అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు నందమూడి కపా కిరణ్, చీమకుర్తి మధ ఎసూదనరావు పాల్గొన్నారు.

వృద్ధులకు బిస్కెట్లు అందజేస్తున్న విద్యార్థులు

వృద్ధాశ్రమానికి చేయూత

ప్రజాశక్తి-పర్చూరు

వంకాయలపాడులోని శ్రీ సాయిరామా పాఠశాల విద్యార్థులు మండల పరిధిలోని నూతలపాడులో నున్న ఆశ్రయ వద్ధాశ్రమానికి చేయూత నందించారు. విద్యార్థులు అందరూ కలిసి సేకరించిన 40 కేజీల బియ్యాన్ని ఆశ్రమ నిర్వావాహకులకు అందజేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతి మంగళవారం గుప్పెడు బియ్యం చొప్పున సేకరించి వచ్చిన బియ్యాన్ని యాచకులకు, వద్ధులకు, పేదలకు సహాయార్థం పంపిణీ చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాస్ రెడ్డి, జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే విలువలతో కూడిన విద్యనందిస్తున్న పాఠశాల ఉపాధ్యా యులకు, కరెస్పాండెంట్ విజయ భాస్కర్, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్పొరేటర్లు.. జనసేన గూటికి..

(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ మేయర్ సహా 20 మంది వైసిపి కార్పొరేటర్లు ఎమ్మెల్యే జనార్ధన్ వద్దకు వెళ్లిపోయారు. వారంతా సిఎం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిపోయారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి సన్నిహితంగా ఉన్న వారంతా వైసిపిలోనే కొనసాగారు. తర్వాత బాలినేని కూడా జనసేనలో చేరిపోయారు. దీంతో వాళ్లు కూడా ఆయన వెంట వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జనసేనలో చేరేందుకు పలుసార్లు ప్రయత్నం చేయగా ఇప్పటివరకూ కుదరలేదు. ఎట్టకేలకు వారికి జనసేన అధ్యక్షుడి కటాక్షం లభించింది. మంగళవారం సాయంత్రం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు ప్రణీత్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావుతో సహా 20 మంది కార్పొరేటర్లు, 50 మంది వైసిపి నేతలు ఉన్నారు. కార్పొరేషన్‌లో ఈ రెండు గ్రూపుల కార్పొరేటర్ల మధ్య ఎలాంటి పరిస్థితులు కొనసాగుతాయో చూడాలి. అందరూ అధికార కూటమి పక్షంలోకి చేరిపోయారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

పిట్టలవానిపాలెం మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు జరిగే అవకాశం ఉందని కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మండలాల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతుదారులు పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు మద్దతుదారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. పిడిఎఫ్ అభ్యర్థి తరపున పోలింగ్ ఏజెంట్లుగా ఎవరూ ఉండకుండా ఉండేందుకు బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారం అండగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, నగదు పంపిణీ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పోలింగ్ రోజున అక్రమాలు జరిగే పరిస్థితి ఉందని, ఎన్నికలు జరిగే అన్ని మండలాల్లో జరుగుతున్న అక్రమాల విషయమై తగిన చర్యలు తీసుకొని.. పోలింగ్ సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిఐటియు నాయకులు సిహెచ్.మజుందార్, ఎం.వసంతరావు తదితరులు కోరారు.

ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెంకటమురళి చెప్పారు. జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న కొన్ని మండలాల నుంచి అక్రమ చర్యలకు సంబంధించి కొన్ని అంశాలు తమ దృష్టికి వచ్చాయని ఎస్‌పి చెప్పారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నటు ఎస్‌పి తెలిపారు. పోలింగ్ రోజు ఏమైనా సమస్యలు ఎదురయితే తమ దృష్టి తేవాలన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 309/2021

మండగిరి వెంకటసుబ్బయ్య .. వాది

ఎదిరి

షేక్ ఖాదర్ బాషా .. ప్రతివాది

ప్రతివాది వివరములు

షేక్ ఖాదర్ బాషా తండ్రి మహబూబ్ వలి,
పాములపల్లె రోడ్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

సదరు O.S.No.309/2021 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు దావాలో శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిన మీరు కావలయుననే ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టువారు 12-03-2025వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై వాయిదా తేదీన తెలియ జేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీపై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈనోటీసు ద్వారా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

CHANGE OF NAME

I , HANUMAN CHOUDARY EADARA (old name) s/o **YESUDAS,** Resident of D.no.6-106,chavatapalem village,Ammanabrolu,Prakasamdt, Andhra Pradesh,523180.I have changed my name as **HANUMAN CHOWDARY EDHARA** (newname) S/o **YESUDAS,** Hereafter my name known as **HANUMAN CHOWDARY EDHARA** (new name) S/O **YESUDAS.**

దావా సమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్‌జడ్జ్ వారి కోర్ట్ లో.

OS.No : 49/2018

Between:-

M/s శ్రీనివాస ఏజెన్సీస్, చీరాల.
రిప్రజెంట్స్ బై ఇట్స్ ప్రొప్రైటరు.
కోల్ల శ్రీరాములు ....వాది

V/s

భవనం శివ ప్రసాదరెడ్డి & వగైరాలు... ప్రతివాదులు

To,

D4) భవనం రాజశేఖరరెడ్డి.
S/o లేటు నారాయణరెడ్డి.
R/o వంకాయలపాడు. గ్రామం,
ఇంకొల్లు మండలం, పర్చూరు D.M.C.,
బాపట్ల జిల్లా.

పై కోర్ట్ నందు వాది ప్లెంట్ పరిహారం నిమిత్తం, మీ పైదావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.05-03-2025. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ : 05-03-2025న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీపరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది.

వాయిదా తేదీ : 05-03-2025.
చీరాల
తేదీ: 25-02-2025

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
పోతిని సురేంద్ర
పోతిని వెంకన్న చౌదరి
వాది తరపు అడ్వొకెట్స్

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.A.No.63 /2023
IN
E.P.No.12 /2020
IN
OS.No. 3 /2010

1) బెజవాడ శ్రీ లక్ష్మి
2) వద్దినేని ఆంజనేయులు
....PETITIONERS/1st and 3d JDRs

Vs

1) బత్తుల వెంకట నారాయణ వగైరాలు
... RESPONDENTS

To
RESPONDENTS 3 and 4

R3) సుతారం పద్మావతి W/o రామలింగాచారి,
చెకూరపాడు గ్రామము, నాగులుప్పలపాడు
మండలము, ప్రకాశం జిల్లా,

R4) గుమ్మడి స్వప్న W/o వెంకటేశ్వర్లు,
ఉప్పుగుండూరు గ్రామము, నాగులుప్పలపాడు
మండలము, ప్రకాశం జిల్లా,

పై నెంబరు E.A.NO.63/2023 E.P.No.12/2020 IN OS.NO.3/2010 పిటీషన్ లో 3మరియు 4 రెస్పాండెంట్లు అయిన మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబర్ పిటిషన్ E.A.No.63/2023 EP No. 12/2020 IN OS.No.3/2010లో మీ హజరు నిమిత్తం తేది 13-03-2025 నకు వాయిదా కలదు. కనుక ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పైనెంబర్ E.A.No.63/2023 IN EP.No.12/2020 IN OS.No.3/2010 లొ మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 13-03-2025

ఇట్లు
పెంద్యాల శివహరి B.A., L.B.L
అద్వకేట్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మూగ జీవాలకు పస్తులు..!

తాత్కాలిక గోశాలకు గోవుల తరలింపు

దాణా ఏర్పాటు చేయని అధికారులు

గోశాలలో ఆవులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం మూగ జీవాలకు పస్తులు మిగిల్చింది. ఆకలి, దప్పిక తీర్చేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేకుండా మున్సిపల్ కార్యాలయ వెనుక భాగంలోని వాటర్ ట్యాంకు ప్రాంగణంలో పది రోజుల క్రితం తాత్కాలిక గోశాల ఏర్పాటు చేశారు. మార్కాపురం పట్టణంలోని రహదారుల్లో సంచరిస్తున్న ఆవులను ఈ తాత్కాలిక గోశాలకు తరలించారు. అయితే అక్కడ ఉంచిన ఆవులకు గ్రాసం అందుబాటులో ఉంచలేదు. దాహం తీర్చేందుకు నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఎవరైనా దయతలిచి దాతలు కొనుగోలు చేసి ఇచ్చిన కూరగాయలు మాత్రమే వాటికి ఆహారంగా అందుతోంది. దాతలు ముందుకు రాని రోజుల్లో పస్తులుంటున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా దానికి గ్రాంటు ఇవ్వదు. గ్రాసం, దాణా లేకుండా మూగజీవులను గోశాలలో బంధించడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఆకలి బాధతో మూడు ఆవులు ఈ కొద్ది రోజుల్లో మృతి చెందినట్లు తెలిసింది. ఆవుల యజమానులను గుర్తించి వారికి అప్పగిస్తే సరిపోతుంది కదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆవుల యజమానులపై చర్యలు తీసుకోవడమో గోశాలలో ఆవులకు మేత ఏర్పాటు చేయడం కానీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రీసర్వేలో లోపాలు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

రీసర్వే రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రీసర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం నాగులుప్పలపాడు మండలంలోని పోతవరంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించారు. పలు సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగురాలైన మాడగుల మరియమ్మను పింఛను ఎంత వస్తుందని ప్రశ్నించారు. రూ.6 వేలు వస్తుందని మరియమ్మ తెలిపింది. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలో రీసర్వే చేస్తున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఎంపీడీవో వై.మహాలక్ష్మి, తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రమేష్ బాబు, సర్వేయర్ రత్నాకర్, వీఆర్వోలు రాణి సుబ్బరామయ్య, ఎర్ర సుబ్బయ్య, ఏసయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

12న ఒంగోలు జాతి పశువుల వేలం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రంలో మార్చి 12వ తేదీన 53 ఒంగోలు జాతి పశువుల వేలం పాట నిర్వహిస్తున్నట్లు పశుక్షేత్రం డిడి బి.రవి తెలిపారు. వాటిలో ఒట్టి ఆవులు 14, ఒంగోలు జాతి పెయ్యదూడలు 7, కోడె దూడలు 22, ఒంగోలు జాతి కోడెలు 10 మొత్తం 53 పశువులకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటలో పాల్గొనదలచినవారు ముందుగా తమపేర్లు నమోదు చేయించుకొని ప్రతి పశువుకు రూ.5 వేల ధరావతు చెల్లించాలన్నారు. పాటలో గెలుపొందిన వారు మొత్తం సొమ్ము వెంటనే చెల్లించి పాడిన పశువును తరలించుకు పోవాలన్నారు. లేనిచో రోజుకు రూ.5 వందలు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాటలో పాల్గొను వారు పశుపోషకులుగా స్థానిక పశు వైద్యశాల వైద్యాధికారి దగ్గర నమోదు చేసుకొని ఉండాలన్నారు. పాటలో నెగ్గని వారు రశీదు ఇచ్చి ధరావతు తీసుకోవచ్చన్నారు. ఆసక్తి గలవారు 11వతేది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పశుక్షేత్రం ఆవరణలో పశువులను పరిశీలించుకోవచ్చని డిడి తెలిపారు.

డివైడర్ తగిలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కందుల ఓబులరెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో రహదారిపై ఉన్న డివైడర్‌ను తట్టుకుని కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మార్కాపురం మండలంలోని అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన గుట్టల చిన్న వెంకటేశ్వర్లు (60) రోజువారీ వేతనంతో హోటళ్లలో పనిచేస్తుంటాడు. మంగళవారం కూడా రోజు మాదిరిగా పని కోసం మార్కాపురం పట్టణానికి వచ్చారు. కందుల ఓబులరెడ్డి హాస్పటల్ వద్ద రోడ్డు దాటే క్రమంలో డివైడర్ తగిలి కిందపడిపోయాడు. అతను ఈ పాటికే కేన్సర్ రోగి. ఈ కారణంగా రక్తపు వాంతులతో సంఘటనా స్థలంలో మృతి చెందాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. పట్టణ-2వ ఎస్ఐ డాక్టర్ ఎం.రాజమోహన్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అందజేసిన యూనిఫాంతో విద్యార్థులు

విద్యార్థులకు యూనిఫాం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని దేవరపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్ యూనిఫామ్ పంపిణీ చేశారు. దేవరపాలెం పాఠశాల స్కౌట్ అండ్ గైడ్స్ పథకం కింద ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్ యూనిఫామ్ సిద్ధం చేశారు. వాటిని డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత అలవడానికి స్కౌట్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీ, ప్రధానోపాధ్యాయుడు భాస్కర శాస్త్రి, స్పోర్ట్ అండ్ గైడ్స్ శిక్షకులు ఎన్ఎల్ శివ పార్వతి, డి.నాగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని వివేకానంద హై స్కూల్లో మంగళవారం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కేర్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులను పరీక్షించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.మాల్యాద్రి, కేర్ దంత వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలి

ఉన్నత పాఠశాల వీడ్కోలు వేడుకల్లో గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్, వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎరిక్షన్ బాబుకు ఘన స్వాగతం పలికారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పఠాన్ రసూల్ ఖాన్, ఎస్ఐ పి.చౌడయ్య, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మంత్రు నాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎరిక్షన్‌బాబు

కమల కాన్సెప్ట్ స్కూల్లో..

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మార్కాపురం పట్టణంలోని కమల కాన్సెప్ట్ స్కూల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కమల విద్యాసంస్థల ఎకడమిక్ డైరెక్టర్ శ్రీమతి పెనుగొండ భువన సింధుజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో మొట్టమొదటి సర్టిఫికెట్ పదో తరగతిలోనే వస్తుందని మంచి తెలివితేటలు, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, వంటి లక్షణాలు ఈ యొక్క దశలోనే అలవర్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు కెరియర్ పట్ల అవగాహనను కలిగి ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కమల బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, కమల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కమల సిబిఎస్ఇ పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప్ రంజన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్ సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీకొన్న బైకు

యువకుడు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

అంబులెన్స్‌లో క్షతగాత్రులు

మృతి చెందిన నాని

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎద్దుల బండిని బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కనుమళ్ల పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కనిగిరి మండలం శాఖవరం గ్రామానికి చెందిన కరాటపు నాని (23), మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మోటార్ బైక్ మీద కె.బిట్రగుంట డాబా వద్దకు వెళ్తుండగా ముందు వెళ్తున్న ఎద్దుల బండిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నాని మృతి చెందగా ఇద్దరు స్నేహితులకు తీవ్ర గాయాలు కావటంతో కందుకూరు ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

అర్ధరాత్రి సమయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని కందుకూరు వెళ్తూ క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. కందుకూరు జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించి అక్కడ నుంచి వెళ్లారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ బి.మహేంద్ర పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కటారపు నాని కనిగిరి కాగా అతని స్నేహితులతో కలిసి అమెజాన్‌లో పనిచేస్తూ కందుకూరులోనే ఉంటున్నారు. సరదాగా బిట్రగుంటకు వెళ్లి డాబాలో భోజనం చేద్దామనుకున్న వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడంతో తోటి స్నేహితులు తల్లడిల్లిపోయారు.

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదు అయింది. పోలీసులు వివరాల ప్రకారం... మండల పరిధిలోని గాజులపాలెంకు చెందిన యువకుడు మైనర్ బాలికను తన మాయమాటలతో ఈనెల 20వ తేదీన ఇంటి నుంచి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసుగా నమోదు చేశారు. అనంతరం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి బాలికను స్టేషన్‌కు తరలించారు. దీనిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివరామయ్య తెలిపారు.

దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆలయంలో హుండీని పరిశీలిస్తున్న ఎస్ఐ శివరామయ్య

మండల కేంద్రమైన మద్దిపాడులోని బీసీ హాస్టల్ పక్కన ఉన్న సాయిబాబా గుడిలో చోరీ జరిగింది. పోలీసులు వివరాల ప్రకారం.. సాయిబాబా గుడిలో హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారని పూజారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ శివరామయ్య ఘటన స్థలాన్ని పరిశీలించారు. పూజారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొంత నగదు అపహరణకు గురైనట్లు సమాచారం. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివరామయ్య తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-మద్దిపాడు

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం అధికారులు పట్టుకున్నారు. మండల పరిధిలోని కొలసనకోట ఇసుక రేవులో అక్రమంగా ఇసుకను తవ్వుతుండగా ఒక ట్రాక్టర్‌ను, మద్దిపాడులో మరొక ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకున్నారు. నిబంధనల మేరకు వాటికి జరిమానా విధించినట్లు తహశీల్దార్ సుజన్ కుమార్ తెలిపారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్‌ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్‌లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి ప్రజ్ఞ హాస్పిటల్స్ అధినేత కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.శ్రీనివాస్, జనరల్ మెడిసిన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మంజువాణి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 88 మందికి బరువు, రక్తపోటు, రాండమ్ బ్లడ్ షుగర్, బిఎంఐ, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినపుడు సిపిఆర్ ఎలా చేయాలో వివరించారు. గుండె జబ్బులు, షుగర్ కంట్రోల్లో వుండటానికి తీసు కోవాల్సిన ఆహారం, చేయాల్సి వ్యాయామం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ,సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, సిహెచ్.బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, గుడ్డంటి రమేష్, చింతా రమేష్, జివైజ్రప్రసాద్, తిరుపతిరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చెయ్యొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల మండలం భర్తిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరులో 65/2లో ఎ1.98 సెంట్లలో అనుమతి లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచి ఆచంట రమేష్ తెలిపారు. అక్రమంగా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్‌లో ప్లాట్లు కొని మోసపోవద్దని ఆయన సూచించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు అందజేసినట్లు సర్పంచి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమ లేఅవుట్ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.అనుమతి లేని లేఅవుట్‌లోని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తారని తెలిపారు.ఇలాంటి ప్లాట్లలో గృహాలు నిర్మించుకోవడానికి గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు ఇవ్వరని తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ప్లాట్లు వేసిన వారు ప్లాట్ల ఖరీదులో 10 శాతం జరిమానాగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, పట్టణ గ్రామీణ ప్రణాళిక శాఖ (డిటిసిపి) కు గతేడాది డిసెంబర్ 23న గ్రామపంచాయతీ నుంచి లేక రాసినట్లు తెలిపారు. గత ఫిబ్రవరి 17న అక్రమ లేఅవుట్‌లో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని డిటిసిపి జిల్లా రిజిస్ట్రార్‌ను కోరినట్లు అమరేష్ తెలిపారు. ప్రజలు అక్రమ లే అవుట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఈనెల 27న నిర్వహిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ మేక శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో 1982 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. స్థానిక పిఎం రావు ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఓ పోలింగ్ కేంద్రం 900, మరో పోలింగ్ కేంద్రంలో 982 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వివరించారు. ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మహాశివరాత్రి సందర్భంగా..

ఆలయాల వద్ద డ్రోన్లతో నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి-చిన్నగంజాం

జిల్లాలోని ముఖ్యమైన ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నట్లు ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలోని సోపిరాల గ్రామంలోని రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని బాల కోటేశ్వరస్వామి దేవాలయాలన్ని ఎస్‌పి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా శివరాత్రి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించారు. క్యూ లైన్లు, బారికేడ్ల ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించే, బయటకు వచ్చే మార్గాలను పరిశీలించారు. డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలలని ఆదేశించారు. రైల్వే ట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ఎండోమెంట్, ప్రాథమిక ఆరోగ్య, అగ్నిమాపక , విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీరామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలకు మహా శివరాత్రి సందర్భంగా సుమారు 80,000 మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా చీరాల డిఎస్‌పి మొయిన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 130 మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నామన్నారు. వీరిలో ఓ ట్రైనీ డిఎస్‌పి, ముగ్గురు సిఐలు, 9 మంది ఎస్‌ఐలు ఉన్నట్లు తెలిపారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో 30 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు డ్రోన్లను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు సారథ్యంలో ముగ్గురు సిఐ లు, ఆరుగురు ఎస్సై లతో కలిపి సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గోవాడ ఆలయ పరిసర ప్రాంతాలలో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి మోయిన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్‌ఐ రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్లు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్‌పి తుషార్ డూడి

ట్రాఫిక్ మళ్లింపు : ఎస్‌ఐ

మహాశివరాత్రి తిరునాళ్ళ సందర్భంగా ప్రజలు, భక్తుల సౌకర్యాల నిమిత్తం ట్రాఫిక్ ను మళ్లించినట్లు చిన్నగంజాం ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పరిష్కరించుకొని జరగనున్న తిరునాళ్లకు పూలవారిపాలెం గ్రామం నుంచి జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు మార్గం మూసి వేస్తున్నట్లు తెలిపారు. కడవ కుదురు వైపు నుంచి వచ్చే ఆటోలు, ట్రాక్టర్లు కళ్యాణ మండపం వద్ద పార్కింగ్ చేసుకోవాలన్నారు. జాతీయ రహదారి టీ జంక్షన్ నుంచి ఆటోలు, ట్రాక్టర్లు హెూండా షోరూం వద్ద పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. సోపిరాల రైల్వే గేట్ వద్ద నుంచి మొలకా రెడ్డి విగ్రహం వరకు భక్తుల సౌకర్యార్థం వన్‌వేగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాలు ఎదురు వెళ్లకూడదని సోపిరాల రైల్వే గేట్ వద్ద నుంచి పల్లెపాలెం వైపు వెళ్లే రోడ్డునూ వన్ వేగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెదగంజాం నుంచి వచ్చే వాహనాలు కూడా రాజు బంగారు పాలెం నుంచి హైవే రోడ్డు వైపునకు మళ్లించడమైనది.చీరాల నుంచి ఒంగోలు, ఒంగోలు నుంచి చీరాల వెళ్లే ఆర్‌టిసి బస్సులకు చిన్నగంజాం గ్రామంలోకి అనుమతి లేదని తెలిపారు. టి జంక్షన్ వద్ద బస్సులు ఆగుతాయని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా తిరునాళ్లకు వచ్చే ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండే విధంగా ట్రాఫిక్‌ను మళ్లించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కథా విన్యాసాలు, నత్య ప్రదర్శనలు, శివపార్వతుల వేషధారణ ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు భక్తి భావంతో శివపురాణ గాథలను వివరిస్తూ కథా ప్రదర్శన చేశారు. తాండవ నత్యం అలరించింది. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ వందనా శర్మ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో సంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. చైర్మన్ పైనం ఎడుకొండలరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక వైవిధ్యాన్ని అంగీకరించి పరస్పర గౌరవ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో చిన్నారులు

అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం మంగళవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్యే కొండయ్య సమయపాలన అద్భుతంగా పాటించారని అందరూ ఆయనను పాలో అవ్వాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రశంసిస్తూ అభినందించారు.ఈ సందర్భంగా చీరాల పరిస్థితులపై ఎమ్మెల్యే తన గళం వినిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షను పథకాన్ని అమలు చేశామన్నారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కాలువలు, రోడ్లకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆటపాటలతో విద్యనందించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆటాపాటలతో కూడిన విద్యా బోధనను అందించాలని సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి బిల్లా మోజేష్ తెలిపారు. కర్లపాలెంలో అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికేట్ కోర్స్ శిక్షణా తరగతులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కత్యాల ద్వారా నేర్చుకున్న సామర్థ్యాలను అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అందించినప్పుడే ఈ శిక్షణ యొక్క లక్ష్యాలు నెరవేరుతాయన్నారు.ఎంపిడిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారు లకు ఆట,పాట, మాట,కత్యాల ద్వారా అద్భుతమైన విద్యా బోధనను అందించాలన్నారు. మండల విద్యాశాఖాధికారి మనోరంజని మాట్లాడుతూ ఆరు రోజుల పాటు నిర్వహించిన జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణతో ఐదు రకాల అభివద్ధి సాధిస్తారన్నారు. ఎంఇఒ-2 ఎన్. విజయ శ్రీ మాట్లాడుతూ ఎఫ్‌ఎల్‌ఎన్ యొక్క లక్ష్యాలను నెరవేర్చటమే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి హెచ్‌ఎస్ రాజుపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కర్ రెడ్డి ,డిఆర్‌పిలు గుడూరు వెంకయ్య, ఎస్‌డి .జమీర్, రాజేష్ , సూపర్ వైజర్లు కె.శేషకుమారి, ఎం.నాగమల్లేశ్వరి ,కెజెఎస్.సౌజన్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిల్లా మోజేష్

నీటిఎద్దడి లేకుండా చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగునీటిని చెరువులలో భద్రపరుచుకోవాలన్నారు. కష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈ నెల మార్చి 15వ తేదీతో ముగియనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సిపిడబ్ల్యూఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పిడబ్ల్యూఎస్ చెరువులన్నింటినీ నూరు శాతం నింపాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దష్టిలో ఉంచుకొని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వథా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించరాదన్నారు. జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తారాలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంత రాజు, కష్ణా పశ్చిమ డెల్టా, ఎన్నెస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

16వ డివిజన్‌లో

ఇళ్లు కూల్చివేత అత్యంత హేయం..

- నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు స్థలాలు కేటాయించాలి
- సిపిఎం డిమాండ్

16వ డివిజన్ నిర్వాసితులతో మాట్లాడుతున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నష్టపరిహారం చెల్లించకుండా అభివృద్ధి, ఆక్రమణల పేరున నివాసగహాలు తొలగించడం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం నగర కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఐదు రోజుల క్రితం ఒంగోలు నగరం, 16వ డివిజన్ కొప్పోలు రోడ్డు పులి వెంకటరెడ్డి కాలనీ, రాజీవ్ గహకల్ప, ఇందిరమ్మ కాలనీ, విలేకర్ల కాలనీలలో నగర అభివద్ధి – ఆక్రమణల పేరున సుమారు 50 పక్కా నివాస భవనాలను అధికారులు కూల్చివేశారు. సామాన్లు సర్దుకునేందుకు సైతం అవకాశం ఇవ్వకుండా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇండ్లను కూల్చివేశారు. దీంతో సుమారు 50పైగా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అధికారులు కూల్చిన ప్రాంతాన్ని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్, స్థానిక నాయకులు పేతురు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసిందన్నారు. ఆ స్థలాల్లో పక్కాగృహాలు నిర్మించుకున్న నివాసితులను వీధిపాలు చేయటం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. అధికారులు ధనవంతుల స్థలాలు, గహాల జోలికి పోకుండా పేదల నివసించే నివాస గృహాలు, నివాస స్థలాలలో మార్కింగ్ చేయడం పక్కాప్రణాళికలో భాగమని ఆరోపించారు. 2013 భూసేకరణ చట్టం అనుసరించి లబ్ధిదారునికి నష్టపరిహారం చెల్లించకుండా గహాల కూల్చివేతకు పాల్పడటం అనాగరిక చర్యగా ఆరోపించారు. ప్రభుత్వ చట్ట ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణ తొలగింపుతో ఆర్థికంగా నష్టపోయిన లబ్ధిదారులకు ఆర్థిక నష్టంతో పాటు నివాస స్థలం ఏర్పాటు చేయాలని కోరారు.

దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇస్లాం పేటలోని కమ్యూనిటీ హాలులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా వైద్య నిపుణులతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, గుండె జబ్బుల పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు స్నేహ ప్రియ, చిన్న పిల్లల వైద్య నిపుణులు దీప్తి నల్లూరి, ఎముకలు కీళ్ళ వ్యాధుల నిపుణులు వెంకట రవీంద్రా రెడ్డి, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు జహంగీర్ సుల్తాన్, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు కార్తిక్ కామని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, దోస్తీ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ కుటుంబంలో అత్యంత కీలకపాత్ర పోషించే మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్ పాల్గొన్నారు.

వైద్యసేవలందిస్తున్న డాక్టర్ దీప్తి

నేటి నుంచి 'ఉపాస్'లో ఆరోగ్యశ్రీ సేవలు

ప్రజాశక్తి-ఒంగోలు

ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్యశ్రీ సేవలు బుధవారం నుంచి ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హార్ట్‌కేర్ హాస్పిటల్‌లో ప్రారంభం కానున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ విభాగాన్ని బుధవారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు, బిఎన్.విజయ్‌కుమార్, రాష్ట్ర మారీటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావుతో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకపై ఉపాస్ హాస్పిటల్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరూ ఆరోగ్య శ్రీ సేవలను ఉపయోగించుకొని అత్యుత్తమ వైద్యాన్ని పొందగలరని ఆశిస్తున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ జి ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ కె అనిల్ కుమార్, డాక్టర్ ఏ శ్రీనివాసరావు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

కుందేరు వాగులో

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కుందేరు వాగు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుందేరువాగు జిల్లాలో బాపట్ల, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలలో ప్రవహిస్తోందన్నారు. ఆయా మండలాల్లోని కుందేరు వాగు సర్వేపై తహశీల్దార్లను ఆరా తీశారు. కుందేలు వాగు బాపట్ల మండలంలో 97.20 ఎకరాలు, చీరాల మండలంలో 267 ఎకరాలు, చినగంజాం మండలంలో 460 ఎకరాలు, వేటపాలెంలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాగుకు ఇరువైపులా ఉద్యానవన పంటలు, వ్యవసాయ పంటలు వేసిన వారితో మాట్లాడి వాటిని తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాగుపై కట్టడాలు ఉన్నట్లయితే వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కుందేరు వాగులో ఉన్న చెట్ల వేలంపై సంబంధిత డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆరా తీశారు. చెట్ల వేలంను త్వరితగతిన పూర్తి చేసి వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. వేలం ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో కుందేరు వాగు ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, డ్రైనేజ్ శాఖ ఎస్ఈ మురళీకష్ణ, బాపట్ల తహసీల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికష్ణ, చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు, వేటపాలెం తాసిల్దార్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ బాధ్యత అధికారులదే..

సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నింటినీ పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తుల పరిష్కారంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. కేవలం 4.93 శాతం దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. అందరికీ గహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహాశివరాత్రి పండుగను జిల్లా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు తెలియజేశారు. ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని, ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే అందరికీ మంచి జరుగుతుందన్నారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహాశివరాత్రి ఒకటి అని తెలిపారు. శివ పార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఎంపీ మాగుంట శుభాకాంక్షలు

మహా శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న సిఎం

'శ్రీ సరస్వతి' విద్యార్థికి సిఎం అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జెఈఈ మెయిన్స్ రెండవ పేపర్ పరీక్షా ఫలితాలలో జాతీయ స్థాయిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థి లోక్ క్రితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. మంగళవారం ముఖ్యమంత్రిని శ్రీ సరస్వతి విద్యా సంస్థల యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిశారు. పటిష్టమైన విద్యాప్రణాళికను రూపొందించి ఈ ర్యాంక్, ఉత్తమ ఫలితాలు రావడానికి కషి చేసిన ఛైర్మన్ ఆవుల వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు ఎ.గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకర్ రెడ్డి, సిఇఒ ఎన్.సురేష్‌ను ముఖ్యమంత్రి అభినందించారు.

యర్రజర్లలో రీసర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మండలంలోని యర్రజర్లలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ బుధవారం రీసర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు. రీసర్వే నోటీసులు ముందుగానే ఇచ్చారా.? లేదా.? అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్పనిసరిగా హక్కుపత్రాలతో రీసర్వేకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు తహశీల్దార్ ఎస్.వాసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేను పరిశీలిస్తున్న జెసి గోపాలకృష్ణ

ముగిసిన 'జ్ఞాన జ్యోతి' శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ సహకారంతో జ్ఞాన జ్యోతి అంగన్‌వాడీ వర్కర్ల శిక్షణ శిబిరాలు జరిగాయి. మంగళవారం ముగింపు సభ నిర్వహించారు. ఈ ఆరు రోజులు జరిగిన శిక్షణ శిబిరంలో సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యక్రమంలో అంతర్భాగంగా నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి అంగన్‌వాడీ వర్కర్ 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణ శిబిరాలు మంగళవారంతో ముగిశాయి. ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు, 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు రెండు దశలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఖాదర్ మస్తాన్, పర్యవేక్షణ అధికారిగా మండల విద్యాశాఖ అధికారి-2 బి రమాదేవి, డిఆర్‌పిలుగా అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ కే అనురాధ, బి. నాగార్జున, విక్రమ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి చిన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె ఖాదర్ మస్తాన్, కే అనురాధ మాట్లాడుతూ మూడు సంవత్సరాల వయసు నుంచి 6 సంవత్సరాల వయసు పిల్లలను అంగన్‌వాడీ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అలాగే బడిమానిన పిల్లలను అంగన్‌వాడీ స్కూల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. ఈ ఆరు రోజుల శిక్షణ తరగతుల్లో రోజుకొక అంశంపై శిక్షణ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ఆరు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం వారు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతిరోజూ వివిధ రకాల అంశాలతో కృత్యాల నిర్వహణ ద్వారా డిస్ట్రిక్ రిసోర్సు పర్సన్ అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. శిక్షణార్థులకు సాల్ట్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద మౌలాలికి దద్దాల నివాళి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన షేక్ పెద్ద మౌలాలి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ఉప్పలపాడు గ్రామానికి వెళ్లి పెద్ద మౌలాలి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ యంబడి ప్రవీణ్ కుమార్, సిద్దు వెంకటరెడ్డి, పాలుగుళ్ల రత్నారెడ్డి, నామాల్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, జాన్సన్, షేక్ నాయబ్ రసూల్, మాజీ సర్పంచ్ గొబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: ప్రత్యేక అలంకరణలో మిట్టపాలెం నారాయణస్వామి, ఫోటో :1, శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం, ఫోటో :2 భక్తుల కొంగు బంగారం నారాయణుడు

శివరాత్రికి 'మిట్టపాలెం' ముస్తాబు

ప్రజాశక్తి-సిఎస్ పురం

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో నారాయణస్వామి ఆలయం ఒకటి. ప్రతి ఏడాది ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో ఆలయ గోపురాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మహాశివరాత్రి పర్వదినం రోజు అనగా 26వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు లక్ష్మీనారాయణ సహిత రుద్ర హోమాలు మహా పూర్ణాహుతి, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామి వారికి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. నారాయణస్వామి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు ఒంగోలు నుంచి పొదిలి, కనిగిరి, సిఎస్ పురం మీదుగా ఆలయానికి చేరుకోవచ్చని తెలిపారు. ఆలయ ఈవో గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

భైరవకోనలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భైరవకోనకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వంశీకృష్ణారెడ్డి, శ్యామ్ సుందర్‌రాజు, జి వెంకట్రామరాజు తెలిపారు. టిడిపి నాయకుడు శ్యామ్ సుందర్ రాజు సహకారంతో క్యూలైన్లలో శాశ్వతంగా ఉండేలా స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ముప్పాళ్ల రామయ్య గారి వెంకట నరసరాజు, విజయరాజు, వెంకట్రామయ్య, రామసుబ్బయ్యల సహకారంతో క్యూ లైన్‌లో ఉండే భక్తులకు తాగునీటి కోసం ఫిల్టర్‌లు ఏర్పాటు చేశారు. అన్నదానం చేసే వారికి, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించినట్లు చెప్పారు. క్యూ లైన్‌ల వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తులు దేవస్థానం సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

పీఎం కిసాన్ నగదు పడిన రైతులు అందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ కనిగిరి ఏడిఏ ఏ వెంకటరమణ తెలిపారు. మండలంలోని కే అగ్రహారం గ్రామంలో మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రీ క్యాంపు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎ వెంకటరమణ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతి రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అని, ఈ నెల 28 లోపు రైతులందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని చెప్పారు. రైతులు, అధికారులు ఫార్మర్ రిజిస్ట్రీ గురించి ప్రచారం నిర్వహించారు. అనంతరం చింతపూడి, పెదరాజుపాలెం, కోవిలంపాడు, చంద్రశేఖరపురం రైతు సేవ కేంద్రాలలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని పరిశీలించారు. మండలంలో ఎక్కువమంది వలసదారులు ఉన్నందున గ్రామంలో ఉన్న రైతులను సంప్రదించి ఫోన్ నెంబర్లు కనుక్కొని ఓటిపి ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఒ బి సంపత్ కుమార్, ఏఈఓ పావలి శ్రీనివాసులు, బిపిఏలు వెంకట్‌రెడ్డి, రవికుమార్, రవి రాజశేఖర్, అఖిల్‌బాబు, హరీష్, రామ శారద, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కనిగిరి

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మిట్టపాలెం, భైరవకోన ఆలయాల వద్ద అన్నదానం

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి, భైరవకోన ఆలయాల వద్ద, బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, భైరవకోన ఆలయాల ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్‌లు దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఇబ్బంది కలగకుండా గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాబట్టి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పార్టీ శ్రేణులకు తగిన ప్రాధాన్యం ఉంటుంది

వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైసీపీ వాలంటరీస్ విభాగం అధ్యక్షులు డాక్టర్ నాయబ్‌రసూల్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు జిల్లా పదవి రావడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ గెలుపు కోసం అనునిత్యం పోరాడతానని తెలిపారు. జిల్లాలో నియోజకవర్గం, మండల కమిటీల ఏర్పాటు గురించి చర్చించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు, గౌరవం ఉంటాయని దద్దాల నారాయణ యాదవ్ తెలియజేశారు.

దద్దాలను సన్మానిస్తున్న దృశ్యం

శివరాత్రి వేడుకలకు ఆహ్వానం

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి పట్టణంలోని కొండపై కొలువైన శ్రీ విజయ మార్తాండేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జరుగు మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌ను మంగళవారం మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఐవి నారాయణ ఆధ్వర్యంలో విజయ మార్కండేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆయనతోపాటు కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్, మేనేజర్ ప్రసాద్, శానిటరీ సెక్రటరీ చెన్నకేశవులు తదితరులను ఆలయ కమిటీ సభ్యులు. ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొంట్ల మల్లికార్జున, రాజపూడి వెంకటేశ్వర్లు, కొలిపర్తి మారుతి, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్ : ప్రైవేట్ పబ్లిక్ పీపుల్స్ పార్ట్‌నర్స్ (పి-4) సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి డిఎల్డిఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. సిఎస్ పురం ఒకటి, రెండో సచివాలయాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పి-4 సర్వే ఎంతవరకు వచ్చింది అన్నదానిపై చర్చించారు. పి-4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఆధార్ నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి శ్రీ పార్వతీ సమేత నిర్మా మహేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధ, గురు వారాల్లో జరుగు ఉత్సవ ఏర్పాట్లను స్థానిక ఎస్ఐ వి వేమన మంగళవారం పరిశీలించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, దేవస్థాన చైర్మన్‌గా ప్రతిపాదిత సభ్యులు ఒగ్గు వెంకటరామయ్యలతో కలిసి శివరాత్రి సందర్భంగా బుధ, గురువారాల్లో జరుగు పూజలు, రథోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై కూలంకషంగా చర్చించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, దేవస్థానం పరిసర ప్రాంతాలను పరిశీలించి తగిన సూచనలను చేయాలని కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి కోరారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ దర్శనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎంవి రమణ కిషోర్ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్ఐ

హోరాహోరీగా మహిళా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలను స్థానిక రథం రోడ్‌లోని ఆర్టీసీ ప్రాంగణంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆరు జిల్లాలు విజయనగరం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లా నుంచి మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ముందుగా మహిళా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం పోటీలను ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడల్లో ఒక్కొక్క జట్టు ఐదు జట్లతో పోటీల్లో పాల్గొంటారని చివరిరోజు ఫైనల్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు జరిగిన పోటీల్లో గుంటూరు వర్సెస్ ప్రకాశం తలపడగా గుంటూరు 20 ప్రకాశం 45, విజయనగరం వర్సెస్ ప్రకాశం పోటీలలో విజయనగరం 32 ప్రకాశం 16, విజయనగరం వర్సెస్ చిత్తూరు పోటీలో విజయనగరం 26 చిత్తూరు 23 పాయింట్లతో ముందంజలో ఉన్నారు. చివరిగా విజయనగరం వర్సెస్ గుంటూరు తలపడుతున్నాయి. ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సాగుతున్న ఈ పోటీలను తిలకించేందుకు పొదిలి ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

తలపడుతున్న ఇరుజట్లు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని స్థానిక తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పొదిలి రోడ్డులోని కిజిజి హైస్కూలులో ఫేర్వెల్ వేడుక ఆ పాఠశాల డైరెక్టర్ కెవి రమణారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రావణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలన్నారు. పుట్టుకతోనే ఎవరూ గొప్పవారు కాదని, సాధనతోనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ఆల్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీస్‌కు ఎంపికైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తే విజయం అదే వస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా సమయపాలన పాటించి చదివితే పరీక్షల్లో కూడా ర్యాంకులు సాధించవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంథోని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని ఇంటూరు, తురిమెళ్ళ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి మాట్లాడుతూ సొంత పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలన్నారు. ఆధార్, వన్ బి, ఫోన్ నెంబర్ తీసుకొని వ్యవసాయ సిబ్బంది వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఉయ్యూరు లోకేశ్వరి, ఎఇఒ శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ, భార్గవి, బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల : మండల పరిధిలోని బోయినవారిపాలెం, తోటవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుమతి ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గురించి అవగాహన కల్పించారు. మండలంలోని 3118 పిఎం కిసాన్ లబ్ధిదారులకు వారి బ్యాంక్ ఖాతాలో రూ.62.36 లక్షలు జమ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎలు షేక్ ఆఫియా, బటొషిబ, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు : సొంత భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్టి గుర్తింపు సంఖ్యతో కూడిన గుర్తింపు కార్డు ప్రభుత్వం అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు చెప్పారు మండల పరిధిలోని అదిపూడి, యర్రంవారిపాలెం రైతుసేవా కేంద్రాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కె.సుధీర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతీ రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఎం.శాంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని నాగుల పాలెం, ఏదుబాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు . ఈసందర్భంగా ఎఒ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సొంత భూమిలో ఉన్న రైతులు విశిష్ట సంఖ్య కలిగి ఉండాలన్నారు. విశిష్ట సంఖ్య నమోదు కోసం రైతులు తప్పనిసరిగా రైతు సేవ సిబ్బందిని సంప్రది ంచాలన్నారు. ఈ ఈ కార్ర్యమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది హేమవర్ధిని, నందిని, లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో పంటలు పరిశీలిస్తున్న అధికారులు

అద్దంకి : రైతులు వేసవిలో భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకష్ణ తెలిపారు. మండల పరిధిలోని గోవాడ, చినకొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. భఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఎస్. దీప్తి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయి బాబు, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో వినుకొండ రాజారావు తదితరులు

కలెక్టర్‌ను కలిసిన 'వినుకొండ'

ప్రజాశక్తి - బాపట్ల : గెజిటెడ్ అధికారుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి విన్నవించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు శాఖా పరంగా ఎదురయ్యే సమస్యల గురించి కలెక్టరుకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు సిద్ధార్థ,వివి.సురేంద్ర, నాగేశ్వరరావు, సుమధుర వాణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -వేటపాలెం

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు జాతి నిర్మాణంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ పాత్ర అనే అంశంపై మంగళవారం అవగాహన కల్పించారు. పందిళ్ళపల్లి హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ స్కూల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ కడెం రాముడు ఆధ్వర్యంలో 8,9 తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ నేటి పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి, వారిలో జాతీయ సమైక్యతను, సేవా భావాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, ఉన్నత విద్య అభ్యసించడానికి, ఉద్యోగాలు పొందడానికి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఎలా దోహదపడతాయో అనే విషయాలపై అవగాహన కలించారు. అనంతరం రాముడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శేఖర రావు, విశ్రాంత తహశీల్దారు దోగుపర్తి సుబ్రహ్మణ్యం, విశ్రాంత టిసిఎల్ మేనేజర్ గౌరా బత్తుని జయచంద్ర, రామ బూషి, ఓల్డ్ స్టూడెంట్స్ స్కూల్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి శ్రీమన్నారాయణ, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వాహకులు కర్ణ నాగేశ్వరరావు, ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రాముడును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ముగిసిన 'జ్ఞాన జ్యోతి' శిక్షణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సర్వ శిక్ష అభియాన్, పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్ వైజర్లు సంపూర్ణ, మాణిక్యం మాట్లాడుతూ ఆరు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అంగన్‌వాడీలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

చుండూరు : మండల పరిధిలోని మోదుకూరు, మండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగరాజకుమారి, శకుంతల మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పునరావృతం చేసుకుంటూ పిల్లలకు విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొల్లూరు : కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు సందర్భంగా అంగన్‌వాడీలు అంగన్‌వాడీలు వినూత్న రీతిలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ పై అంగన్‌వాడీలకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో గుర్తించిన అంశాలను చిన్నారుల ఎదుగుదలకు అభివద్ధికి ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులుపాల్గొన్నారు.

సూపర్‌వైజర్లతో అంగన్‌వాడీలు

సంతమాగులూరు : అంగన్‌వాడీలు పిల్లల సంరక్షణతో పాటు, అభ్యసనపై దష్టి సారించాలని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. సంత మాగులూరు ఎస్‌సికాలనీలోని ఎంపిపి పాఠశాలలో అంగన్‌వాడీలకు గత ఆరోజులుగా నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఇఒ కోటేశ్వరరావు శిక్షణ ఇచ్చారు. పిల్లలకు విద్యాబోధనను ఏ విధంగా బోధించాలలనే అంశంపై డిఆర్‌పి ప్రమీల, శివరామకష్ణ, శ్యాం సూరి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 దినేష్ కుమార్, ్రఅంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు : ఇంకొల్లు ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు నిర్వహి స్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు ముగిశాయి. ముగింపు కార్యక్రమలో సిడిపిఒ తిరుమల శెట్టి ఝాన్సీ , ఎంఇఒ -1 అజయ్ బాబు, ఎంఇఒ-2 శ్రీనివాసరావు , డిఆర్‌పిలు కేశవరెడ్డి, మస్తాన్ రెడ్డి, వదనకుమారి, చంద్రారెడ్డి, వాణి, కెఆర్‌పి బేబీ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా, కుర్చీలు అందజేస్తున్న దాతలు

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి- అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో రొటేరియన్ కోట అంజమ్మ, ప్రధానోపాధ్యాయురాలు సౌజన్యంతో ఎన్‌టిఆర్ కాలనీలోని ఎంపిపి స్కూల్‌కు రూ.10 వేల విలువైన బీరువా, కుర్చీలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య,సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు,ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, కోనేటి అనీల్, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీకష్ణ, ఊటుకూరు రామకోటేశ్వరావు, అన్నంగి సుబ్బారావు, అంజాద్ బాషా, అలహరి హరిప్రసాద్, దాత గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీల్‌చైర్లు అందజేత

ప్రజాశక్తి- బాపట్ల : ప్రత్యేక అవసరాలు కలిగిని పిల్లలకు సమగ్ర శిక్షా ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి ఎస్. పురుషోత్తం తెలిపారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లోని భవిత సెంటర్ పరిధిలోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మూడు వీల్ ఛైర్లు, ఒక ట్రై సైకిల్ అందజేశారు. ఈసందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం చదువు, ఫిజియో దేరఫీ తో పాటు అలవెన్స్ లు, ఉపకరణాలు అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహిత విద్యా సమన్వయకర్త ఎం. జ్యోత్స్న, మండల విద్యా శాఖాధికారి-2 దేవరకొండ ప్రసాదరావు, హైస్కూల్ హెచ్‌ఎం బి. రాజశ్రీ, బాపట్ల ఐఈఆర్‌పిడి కరుణ పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - చెరుకుపల్లి : చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. చెరుకుపల్లి ప్రధాన రహదారి ఐలాండ్ సెంటర్ వద్ద అన్ని వైపుల నుంచి వచ్చే వాహనాలు, వ్యక్తులను పరిశీలించేందుకు సిసి కెమెరాలు మంగళవారం ఏర్పాటు చేశారు. నేరాల కట్టడికి, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రానున్న రోజులలో ప్రధాన కూడళ్ళ వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సారాను రూపుమాపాలి

ప్రజాశక్తి - చీరాల : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నాటుసారాను రూపుమాపేందుకు అందరూ బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని ఎక్సైజ్ సిఐ నాగేశ్వరావు తెలిపారు. నాటు సారా నిర్మూలన నవోదయం 2.0 పై మండల పరిధిలోని తోటవారిపాలెం 14వ వార్డులో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మరియు వారి సిబ్బంది నాటుసారా వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. నాటుసారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

'రోబోటిక్స్' వర్క్‌షాప్

ప్రజాశక్తి- కొల్లూరు : కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రోబోటిక్స్ అండ్ ఎఐ వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైటాస్ రోబో పిక్స్ టెక్నాలజీ ఇండియా సిఇఒ డాక్టర్ జిరామకష్ణ మాట్లాడుతూ నెక్స్ట్ జనరేషన్ కోసం బైటాస్ రోబోటిక్స్ టెక్నాలజీ ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్‌పాల్, ప్రిన్సిపల్ అనిత కుమారి రాజన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చికెన్ తిందాం రా..!

- మేళాకు విశేష స్పందన - ఎలాంటి హానీ లేదు: కలెక్టర్

చికెన్ తింటున్న కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'చికెన్ అందరూ తినండి, అపోహలు వద్దు, ఎలాంటి హానీ లేదు' అని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. చికెన్, కోడిగుడ్ల మేళా కార్యక్రమం మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేళాకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఇక్కడ వడ్డించిన చికెన్, ఉడికించిన కోడిగుడ్లను ప్రజలు ఎలాంటి భయం లేకుండా ఇష్టంగా తిన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు. చికెన్ తినడం వల్ల జీబీఎస్ వ్యాధి ఏమీ సోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు.

ప్రజాసమస్యలపై మాట్లాడే

లక్ష్మణరావునే గెలిపించండి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

మాట్లాడుతున్న మణిలాల్

ప్రజాశక్తి- చెరుకుపల్లి

ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పనిచేసే కెస్. లక్ష్మణరావును ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ఎమ్మెల్సీ ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం చెరుకుపల్లి మండలంలో రమాదేవి విస్తతంగా పర్యటించారు. కావూరులోని డాక్టస్ సాఫ్ట్ వేర్ కార్యాలయం, శివాని డిగ్రీ కళాశాల, గీతం డిగ్రీ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు సభ్యులు కె.వీర్రాజు, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: ప్రజల గొంతుక శాసనమండలిలో వినపడాలంటే పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకే ఓటు వేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మణిలాల్ మాట్లాడారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు వై.నవీన్, కే.ఆశీర్వాదం, కే.రమేష్, డి.ఆగస్టీన్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- ప్రజాస్వామ్యాన్ని నిలపాలి.. - కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని నిలపాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. కష్ణా, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఏర్పాట్లను ఆయన వివరించారు. కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలో ఈ నెల 27న జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామన్నారు. 12 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారన్నారు. వారంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ తుషార్‌డూడి సమర్థవంతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ నిఘా ఉంచారని తెలిపారు. బాపట్ల, రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. 100 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులందరికీ రెండు దశలలో శిక్షణలు ఇచ్చామన్నారు. డిఆర్ఓ, ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ప్రాథమిక అభ్యాసాన్ని మెరుగు పరిచేందుకు ఒంగోలు అర్బన్ రూరల్ పరిధిలోని కార్యకర్తలకు చేపట్టిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఒంగోలు డిఆర్ఆర్ఎం హైస్కూల్‌లో జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ట్రైనర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు చావలి వెంకటరమణ మాట్లాడారు. కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు రమాదేవి పాల్గొన్నారు.

శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కృష్ణా, గుంటూరు శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల పరిశీలకులు వి.కరుణ తెలిపారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణపై కష్ణా, గుంటూరు నియోజకవర్గంలోని జిల్లా కలెక్టర్లతో ఎన్నికల పరిశీలకులు కరుణ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు.